మహాకాళి ఆలయంలో చండీహోమం

ముషీరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన మహాకాళి ఆలయంలో శనివారం చండీహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చంద్రమౌళి అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీమాజీ చైర్మన్ ఎయిర్‌టెల్‌రాజు, నాయకులు పి.శ్రీధర్‌చారి, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి దుర్గాభవానీ పునఃప్రతిష్ఠ మహోత్సవం

బర్కత్‌పుర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బర్కత్‌పుర లింగంపల్లి దుర్గాభవానీ పునః ప్రతిష్ఠ, ధ్వజస్తంభ మహోత్సవాన్ని ఈనెల 11 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నట్లు మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షుడు డి.గోపాల్, ప్రధానకార్యదర్శి ఎస్.అరవింద్. ఉపాధ్యక్షుడు యాదప్ప, కోశాధికారి కృష్ణ తెలిపారు. ఈనెల 11న భక్తుల ఊరేగింపుతో పునఃప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 12న వినాయక పూజ, హోమం, మంగళహారతి, 13న దేవతాపూజ, చండీ హోమం, మహా మంగళ హారతి, 14న దేవతాపూజ, అవహిత హోమం, శివపార్వతి కల్యాణం జరుగుతుందని వారు తెలిపారు.

సివరేజీ సమస్యలు లేకుండా చర్యలు


పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్‌లో సివరేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ తెలిపారు. డివిజన్‌లోని అరుంధతినగర్ బస్తీలో ఇటీవల సివరేజీ పైప్‌లైన్ పనులకు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు అడ్డుపడడంతో కార్పొరేటర్ ప్రత్యేకచొరవ తీసుకున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ పోలీసులతో కూడా మాట్లాడి పనులు పనులు ప్రారంభించారు. ఆ పనులను శనివారం వాటర్‌బోర్డ్ మేనేజర్ కృష్ణమోహన్, సూపర్‌వైజర్ శంకర్‌లతో కలిసి పర్యవేక్షించారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, ఉమేష్, దనరాజ్, దేవేందర్, రామచందర్, నాగేందర్ పాల్గొన్నారు.


కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో రుద్రసహిత చండీహోమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ గౌతమ్‌కుమార్ పటేల్, భక్తులు

ఘనంగా రుద్రసహిత చండీ హోమం

కవాడిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాస పౌర్ణమిని పురస్కరించుకొని లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో భక్తిశ్రద్ధలతో శనివారం రుద్రసహిత చండిహోమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాత్విక్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో అమ్మవారికి తెల్లవారు జామునుంచే ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం భక్తుల సమక్షంలో రుద్ర సహిత చండీహోమం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ట్రస్టీ చైర్మన్ గౌతమ్‌కుమార్ పటేల్, ఈవో సాంబశివరావు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ సతీష్, భక్తులు పాల్గొన్నారు.


కళాప్రదర్శనలు నిర్వహించిన కళాకారులు

ఘనంగా వార్షికోత్సవం

చిక్కడపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రీరాఘవ కూచిపూడి నృత్యసంగీత కళానిలయం ప్రథమ వార్షికోత్సవం శనివారం త్యాగరాయగానసభలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 50 మంది కళాకారులు కూచిపూడి నృత్యం, శాస్త్రీయ సంగీతంలో ప్రేక్షకులను అలరించారు. ముందుగా నటరాజ స్వామికి పూజ జరిపించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి శరణ్య, సాయి శ్రావ్య, మరుదూరి రాజా, సంగీత దర్శకులు సాయి కార్తీక్, నాటకరంగ గురువులు చిట్టా శివ ప్రసాద్, కూచిపూడి నృత్యగురువులు ఎస్వీ శివకుమారిని సత్కరించారు. సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకటశ్రీనివాసులు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ పాల్గొన్నారు.

'లలితమైంది లలిత సంగీతం'

చిక్కడపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): లలితమైంది లలితసంగీతం అని కేంద్రమాజీ మంత్రి డా.ఎస్.వేణుగోపాలచారి అన్నారు. శనివారం రాత్రి త్యాగరాయ గానసభలో రసమయి సంస్థ ఆధ్వర్యంలో రసమయి అధ్యక్షులు, లలిత గేయ కళానిధి డా.ఎంకే.రాముతో లలిత సంగీత వైభవం విశ్లేషణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వేణుగోపాలచారి మాట్లాడుతూ లలితగీతాలు వింటుంటే మనస్సుకు ఎంతో హాయినిస్తుందన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, రమ్యారావు, రూపారావు పాల్గొన్నారు.

ఎస్‌వీకేలో పాలస్తీనా సంఘీభావ సభ

రాంనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పాలస్తీనాకు సంఘీభావం తెలపడం కోసం ఇండియన్ పీపుల్స్ ఇన్ సాలిడారిటీ విత్ పాలస్తీనా, ఇన్ డిఫెన్స్ ఆఫ్ రీజన్ సంస్థలు శనివారం రాత్రి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేధావులు, రచయితలు, యాక్టివిస్టులు, యువత, విద్యార్థులు భార్గవి తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో పాలస్తీనా ప్రజలకు ప్రపంచవ్యాప్తంగా సంఘీభావం అవసరమని అన్నారు.


మాట్లాడుతున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

బీసీ రిజర్వేషన్ల సాధనకు జయలలితను ఆదర్శంగా తీసుకోవాలి

బర్కత్‌పుర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల సాధనకు తమిళనాడు మాజీ సీఎం జయలలితను ఆదర్శంగా తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమరణ దీక్షచేపట్టాలని కోరారు. శనివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై డైవర్షన్ పాలిటిక్స్ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుందని జయలలిత మాదిరిగా ఢిల్లీలో తిష్టవేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలని సూచించారు. అఖిల పక్షం బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నేతలు వేద అర్జున్; తేజస్, విప్లవ్, రుద్రాణ్, దేవాన్స్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డిసుధాకర్ తదితరులకు రాఖీలు కడుతున్న ఆప్ మహిళా విభాగం నాయకురాళ్లు


దోమలగూడ హనుమాన్ దేవాలయంలో జరిగిన సత్యనారాయణ వ్రతంలో పాల్గొని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, చైర్మన్ ప్రసాద్ తదితరులు


భోలక్‌పూర్ మసీద్ వద్ద ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు రాఖీలు కట్టిన ముస్లిం మహిళలు

ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ


సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కడుతున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్


కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి రాఖీ కడుతున్న కాచిగూడ కార్పొరేటర్ ఉమాదేవి


బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సంయుక్త కన్వీనర్ అజయ్‌కుమార్‌కు రాఖీ కడుతున్న సోదరి శ్రీలక్ష్మి


రంగానగర్‌లో సోదరుడికి రాఖీలు కట్టిన యువతులు


నల్లకుంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సీహెచ్. మురళీకృష్ణకు రాఖీ కడుతున్న మంత్రి సీతక్క


బీజేపీ మైనార్టీ మోర్చా(వక్ఫ్‌బోర్డ్) రాష్ట్ర కార్యదర్శి ఎండీ మహమూద్‌కు రాఖీ కడుతున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్


చిన్నారి తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క


ఎంపీ ఆర్.కృష్ణయ్యకు రాఖీ కడుతున్న తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మ

ముషీరాబాద్/ అంబర్‌పేట జోన్ బృందం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రాఖీ పండుగ ఆత్మీయతకు ప్రతీక అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ముస్లిం మహిళలు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. చిక్కడపల్లి బ్రహ్మకుమారీస్ కేంద్రంలో ఎమ్మెల్యేకు రాఖీ కట్టారు. దోమలగూడ హనుమాన్ దేవాలయంలో శనివారం సత్యనారాయణ వ్రతంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఆప్ మహిళా విభాగం ఆధ్వర్యంలో.. రాఖీ పండుగను నిర్వహించారు. బాగ్అంబర్‌పేట, రాంనగర్, నల్లకుంట, కాచిగూడ, ముషీరాబాద్, కవాడిగూడ, అంబర్‌పేట, గోల్నాక తదితర ప్రాంతాల్లో అక్కాచెల్లెలు తమ తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టారు.

● భోలక్‌పూర్‌లోని పహాడి మసీదు వద్ద డివిజన్ అధ్యక్షుడు వైశ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ పండుగ వేడుకలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ముస్లిం మహిళలు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... హిందూ, ముస్లింలు పండుగను ఐక్యంగా జరుపుకుంటూ మతసామరస్యాన్ని పెంపొందిస్తున్నారని అన్నారు. పండుగలను ఘనంగా జరుపుకుంటూ మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకుడు ముఠా జైసింహ, మైనార్టీ కమిటీ రాష్ట్ర నాయకులు, రహీం, జునేద్‌బాగ్దాదీ, డివిజన్ మైనార్టీకమిటీ అధ్యక్షుడు మగ్బూల్, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్‌అలీ, ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, గోవింద్‌రాజ్, మీడియా సెల్ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ కేంద్రంలో..

చిక్కడపల్లి: సోదరుడు సోదరి మధ్య ఉన్న బంధం గురించి చెప్పేదే రాఖీ పండుగ అని చిక్కడపల్లి బ్రహ్మకుమారీస్ కేంద్రం హెడ్ జయశ్రీ అన్నారు. చిక్కడపల్లి బ్రహ్మకుమారీస్ కేంద్రంలో శనివారం రాఖీ పండుగ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నేత ముఠా నరేష్‌కు రాఖీ కట్టారు. బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు రశ్మిత, ప్రసాద్‌రావు, బీఆర్ఎస్ నేత కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆప్ మహిళా విభాగం ఆధ్వర్యంలో..

కవాడిగూడ: ఆప్ మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పార్టీ కన్వీనర్ డాక్టర్ దిడ్డిసుధాకర్, మాజీ అధ్యక్షుడు బుర్రా రాముగౌడ్ తదితర నేతలకు ఆప్ మహిళా అధ్యక్షురాలు హేమ జిల్లోజు, మహిళా కార్యాకర్తలు రాఖీలు కట్టారు. అనంతరం డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి 2500 పథకాన్ని, మిగతా మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీనేతలు అబ్బాస్, సోహెల్‌ఖాన్, శివాజీ, శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, ధర్మేందర్ తివారీ పాల్గొన్నారు.

సత్యనారాయణ వ్రతానికి హాజరైన ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్

కవాడిగూడ: రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని దోమలగూడ హనుమాన్ దేవాలయంలో శనివారం సత్యనారాయణ వ్రతం పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ కేఆర్‌కే. ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆలయంలో సత్యనారయణ వ్రతం నిర్వహించడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఎంపీని ఆలయ కమిటీ సభ్యులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జె.పరమేశ్వర్, వై.కృష్ణ, ఆర్.రాము. వెంకట్‌రెడ్డి, శివయాదవ్, 'ఏ' బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీడీ.కృష్ణ, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పోతరాజు బాస్కర్, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా, రాహుల్, చంద్రశేఖర్, రమేష్‌యాదవ్, కృష్ణ. సురేష్, అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


రాంనగర్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి శైలజారెడ్డి, శిల్పారెడ్డి, సమతారెడ్డి


రాంనగర్‌లో సోదరీమణులతో రాఖీ కట్టించుకుంటున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగేష్ ముదిరాజ్


సోదరుడి కార్పొరేటర్ యాకర అమృత


సోదరుడికి రాఖీ కడుతున్న బాగ్అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి


డాక్టర్ ఆదిత్య, సాయి అభిరామ్‌కు రాఖీలు కట్టి హారతి ఇస్తున్న మహిళ

గిరిజనులు, ఆదివాసీల హక్కులు సాధించుకోవాలి

- అదిలాబాద్‌లో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలి
- ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్‌వినాయక్ డిమాండ్


కొమురం భీమ్ విగ్రహం వద్ద జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న గిరిజన ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్ వినాయక్, గౌరవ అధ్యక్షుడు హెచ్‌కే.నాగు, కళాకారులు

కవాడిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గిరిజనులు ఆదివాసీలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్ వినాయక్ పిలుపునిచ్చారు. అదిలాబాద్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీల దినోత్సవం పురస్కరించుకొని శనివారం ట్యాంక్‌బండ్‌పై ఉన్న కొమురంభీమ్ విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు దింసా, వివిధ వేష ధారాణలతో ప్రతి ఒక్కరనీ ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్‌వినాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్‌కె నాగులు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆదివాసీల సమగ్రాభివృద్ధి కోసం ఆదివాసీ బంధు పథకం అమలుచేయాలని డిమాండ్ చేశారు. కొమురం భీమ్ జల్ జమీన్, జంగల్ కోసం పోరాటం చేశారన్నారు. కొమురం భీమ్‌కు భారతరత్న అవార్డు ఇప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలన్నారు. గిరిజన సాధికారత 2010ని తక్షణమే అమలు చేయాలని, ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ కాన్సెప్ట్‌ను తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు జంగేశ్వర్, గిరిజన ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి సోయం ప్రభాకర్, కోశాధికారి సోయం గోవర్ధన్, జాయింట్ సెక్రటరీ యాదగిరి, కుమరం నరసింగరావు, కళాకారులు పాల్గొన్నారు.

అంతరిస్తున్న జాతులపై పరిశోధనలు జరగాలి

- ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డైసీ


మహనీయుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్లు, ఏఎస్‌యూ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాలలో ఆదివాసీలు, వెనుకబడిన జాతులపై అధ్యయనం చేసి సమాజంలో ఆయా జాతుల ఉనికికి గుర్తింపును తీసుకురావాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ఉస్మానియా యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ.డైసీ గుర్తు చేశారు. ఓయూ ఎస్సీ, ఎస్టీ సెల్, ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ (ఏఎస్‌యూ) ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఐ.డైసీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా నేటికీ సమాజంలో అసమానతలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక జాతులు అంతరించిపోయే దుస్థితిలో ఉన్నాయంటే సమాజంలో కొన్ని వర్గాల ప్రజలకే సంక్షేమం, అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రొఫెసర్ రేగ రాజేందర్ మాట్లాడుతూ... నేటికీ ఆదివాసీ జాతులలో విద్య, వైద్యం, ఆరోగ్యం అందక అడవులకే పరిమితమవుతున్నారని అన్నారు. ఆదివాసీ సమాజంపై విస్తృతంగా పరిశోధనలు, డాక్యుమెంటేషన్ ఏర్పాటు చేసి ఆదివాసీ సంస్కృతి, వేల్పులు, జాతర్లపై ప్రజలకు అవగాహన కల్పించి జాతిని జాగృతం చేయాల్సిన బాధ్యత ఆదివాసీ విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ జి.ఉపేందర్, మైనారిటీ సెల్ డైరెక్టర్ డాక్టర్ హమీద, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ ఊకే రాము, ప్రభుత్వ లీగల్ సెల్ అధికారిని సుష్మ, ఆదివాసీ పరిశోధక విద్యార్థులు అరేం అరుణ్ కుమార్, వెంకన్న, బొచ్చు నరేష్, కుంజ కోటి, పీజీ విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సత్కారం


ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను సత్కరిస్తున్న కాంగ్రెస్ నేతలు నాగభూషణం, కృష్ణగౌడ్, శ్రీకాంత్ తదితరులు

రాంనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, శ్రీకాంత్ తదితరులు ఎమ్మెల్యే దానం నాగేందర్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో కలిసి సత్కరించారు.


ఆటపాటల్లో పాల్గొన్న మూడుతరాలకు చెందిన పెద్దలు,పిల్లలు

ఆటపాటల్లో మూడు తరాలు

చిక్కడపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): హెరిటేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడుతరాలకు చెందిన పెద్దలు, పిల్లలు హుషారుగా ఆటపాటల్లో పాల్గొన్నారు. రామచంద్ర వెనుకబడిన ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మ్యూజికల్ చైర్‌లో మూడు తరాల వారిని ఆడించగా 70 ఏళ్ల మహిళ, పదేళ్ల పాప మధ్య మూడు స్థానాల్లో నిలిచారు. మామ్మ, తాతయ్యలతో గల బంధం గురించి పిల్లలు అప్పటికప్పుడు మాట్లాడిన అంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటల పోటీల్లోనూ మూడుతరాల వారూ తమ సత్తాచాటి బహుమతులు పొందారు. తెలంగాణ స్త్రీ సేవా సంస్థ సభ్యురాలు సతీదేవి బాలికలకు రూ.10వేల నగదును అందజేశారు. పిల్లలకు స్నాక్స్ నగదు బహుమతులను హెరిటేజ్ సంస్థ ప్రతినిధి ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. తెలంగాణ స్త్రీ సేవా సంస్థ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెరిటేజ్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ స్త్రీ సేవా సంస్థ అధ్యక్షురాలు, ప్రముఖ రచయిత్రి డా.గురజాడ శోభాపేరిందేవి, ఉపాధ్యక్షులు సంధ్యశ్రీ, సలహాదారు విమల, నాగమణి, విశాలాక్షి, కుమారి, రాణి, అర్చన పాల్గొన్నారు.